# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

నెం.M1/797(02)/2025-DPTO/MTM.

డి.పి.టి.ఓ. వారి కార్యాలయము,
కృష్ణా జిల్లా మచిలీపట్నం
తేదీ: 05.08.2025.

## టెండరు నోటీసు

విషయము:- ఏ.పి.యస్.ఆర్.టి.సి, కృష్ణా జిల్లాలోని అన్ని డిపో మేనేజర్ల ఆఫీస్ మరియు నాన్ ఆపరేషన్ యూనిట్ నందు DEO's/టైపిస్ట్ గా పనిచేయుట కొరకు టెండర్లలో పాల్గొనుటకు అనుభవం మరియు ఆసక్తి గల వారి నుండి నిర్దిష్ట ఫారం లో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

*****

1. ఏ.పి.యస్.ఆర్.టి.సి,కృష్ణా జిల్లా లోగల అన్ని డిపో మేనేజర్ల ఆఫీస్ నందు మరియు నాన్ ఆపరేషన్ యూనిట్ నందు టైపిస్ట్ గా పనిచేయుటకు 10 మందిని (DEO's) సప్లై చేయవలెను.
2. ప్రతి రోజు పనిచేయుటకు పెట్టవలసిన వారి సంఖ్య : E .10 DEOs.
3. పని నిమిత్తం నిర్ణయించిన కనీస నెలసరి విలువ :
   (7% ప్రాఫిట్ మార్జిన్ తో) (DEO's వేజెస్)
   (ఎ) పి.ఎఫ్. కోడ్ గల కాంట్రాక్టరుకు నెలకు : రూ.1,68,030/-
   (బి) పి.ఎఫ్. కోడ్ లేని కాంట్రాక్టరుకు నెలకు : రూ.1,68,290/-
4. కాంట్రాక్టు పరిమితి : 2 సంవత్సరములు (పని తీరును బట్టి మరియొక 1 సం. పొడిగించబడును)
5. ధరావత్తు సొమ్ము : రూ.50,000/-
6. పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ. మరియు కాంట్రాక్టు లేబర్ తో కూడిన లేబర్ లైసెన్సు కలిగి ఉండవలెను. అన్ని అంశాలు ఒకటిగా ఉండి, ఒకరికంటే ఎక్కువ మంది టెండర్ ఫారం దాఖలు చేసిన సందర్భములో, అన్ని టెండరు ఫారంలు సరిగా ఉన్నచో టెండర్ కమిటీ వారు కాంట్రాక్ట్ వర్క్ ను లాటరీ ప్రాతిపదిక మీద కేటాయించబడును.
7. నిర్ణయించబడిన కాంట్రాక్ట్ విలువ కంటే తక్కువ చేసినచో టెండరు తిరస్కరించబడును.
8. కాంట్రాక్ట్ పొందిన టెండరు దారుడు జి.ఎస్.టి. కోడ్ కలిగియున్నచో ప్రతి నెలా కాంట్రాక్టు విలువ మొత్తము పై జి.ఎస్.టి. కట్టవలెను. ఆ విధముగా కట్టిన జి.ఎస్.టి. విలువను తిరిగి పొందగోరిన యెడల సదరు జి.ఎస్.టి. రశీదు నకలు నెలవారీ క్లెయిమ్ తో జతపరచవలెను మరియు కాంట్రాక్టు విలువ పై జి.ఎస్.టి. టి.డి.ఎస్. 2% (సి.జి.ఎస్.టి.-1%, ఎస్.జి.ఎస్.టి.-1%) మినహాయించబడును.
9. టెండరు ఫారము ఎవరి కొరకు తీసుకున్నారో వారి పేరు మీద వేయవలెను.
10. ఏ క్షణమునందైన ఏ కారణము తెలుపకయే టెండరు రద్దు చేయుటకు లేదా తిరస్కరించుటకు టెండరు కమిటీకి అధికారము కలదు.
11. టెండరు పొందినవారి ఇ.యం.డి. రుసుము సెక్యూరిటీ డిపాజిట్ గా మార్చబడును.

(త్రిప్పి చూడుము....)

Scanned with OKEN Scanner

12. ఇ.యం.డి. రుసుము రూ. 50,000/- లు క్రాస్ చేసిన డి.డి.ని పూర్తి చేసిన టెండరు ఫారముతో జతపరచి. **డి.పి.టి.ఓ. ఏ.పి.యస్.ఆర్.టి.సి మచిలీపట్నం వారి కార్యాలయము** లో ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో ఈ క్రింది ప్రకటించిన నిర్ణీత సమయంలో వేయవలెను. డి.డి.ని అకౌంట్స్ ఆఫీసర్, ఏ.పి.పి.టి.డి. **కృష్ణాజిల్లా, మచిలీపట్నం** వారి పేరు మీద తీయవలెను. టెండరు ఫారము ఖరీదు రూ. 1,180/- (18% జి.ఎస్.టి. తో కలిపి).
13. నియమించవలసిన పనివార్ల సంఖ్య తగ్గవచ్చును లేదా పెరగవచ్చును.
14. పై టెండర్లకు సంబంధించిన టెండరు ఫారములు/దరఖాస్తులు **డి.పి.టి.ఓ.** ఏ.పి.యస్.ఆర్.టి.సి, **కృష్ణాజిల్లా, మచిలీపట్నం వారి కార్యాలయము లో** ఉదయం గం.10.30 ని||ల. నుండి సాయంత్రం గం. 16.00 మధ్య ది.07.08.2025 నుండి 21.08.2025 వరకు ఆఫీసు పని వేళలలో అమ్మబడును.
15. పూరించిన టెండరు ఫారములు **డి.పి.టి.ఓ**, ఏ.పి.యస్.ఆర్.టి.సి. **కృష్ణాజిల్లా, మచిలీపట్నం** వారి కార్యాలయములో, ఏర్పరచిన టెండరు పెట్టెలో ది.22.08.2025 న మధ్యాహ్నం 14.00 గం.ల లోగా వేయవలెను, అదే రోజున మధ్యాహ్నం 15.00 గం. లకు టెండర్లు వేసిన వారి సమక్షములో గాని వారు ఆథరైజ్డుగా పంపిన ప్రతినిధుల సమక్షములో గాని టెండర్ల పెట్టె తెరువబడును.
16. కాంట్రాక్టర్ తాను నియమించిన వర్కర్లకు ప్రభుత్వం చే నిర్దేశించిన మినిమం వేజెస్ తగ్గకుండా ప్రతి నెల వేతనాలను మొదటి వారములో బ్యాంకు అకౌంట్ ద్వారా మాత్రమే చెల్లించి బ్యాంకు స్క్రోల్ ను క్లెయిమ్ బిల్లు తో పాటు అందజేయవలెను
17. టెండరుదారు ఫారం "సి" కాంట్రాక్టు లేబరు (R&A) ACT 1970 (Licence of Contractor Establishment) లేబరు లైసెన్స్ తప్పనిసరిగా కలిగివుండవలెను.
18. ఒక వ్యక్తి పేరు మీద ఒక టెండరు మాత్రమే దాఖలు చేయవలెను. అదే వ్యక్తి వివిధ ఏజెన్సీ/సొసైటీ/సంస్థ లలో వివిధ హోదాలలో ఆ సంస్థ పేరు మీద ఒకటి కంటే ఎక్కువ టెండర్లు దాఖలు చేసినచో ఆ టెండరు ఫారము తిరస్కరించబడును మరియు ధరావత్తు సొమ్ము జప్తు చేయబడును.
19. కాంట్రాక్టు పొందిన టెండరుదారుడు, ప్రతి ఒక్క వర్కర్ ను పనిలో పెట్టుటకు ముందే వారి పేరు మీద తప్పనిసరిగా రూ. 10,00,000/- ( పది లక్షల రూపాయలు) విలువకు తగ్గకుండా " ACCIDENT INSURANCE POLICY" చేసి కాపీలను ఆఫీసులో అందచేయవలెను. తదుపరి మాత్రమే కాంట్రాక్టు వర్కు ప్రారంభించవలెను.
20. కాంట్రాక్టు వర్కర్లకు నెలవారి జీతము బ్యాంకు ద్వారా మాత్రమే చెల్లించవలెను.

నిర్ణయించిన పనులకు సంబంధించిన విధులు – నిబంధనలు టెండరు ఫారంతోపాటు ఇవ్వబడును.

డి.పి.టి.ఓ. ఏ.పి.యస్.ఆర్.టి.సి
కృష్ణా జిల్లా , మచిలీపట్నం

దీని నకలు ఈ క్రింది వారికి తగు సమాచారము నిమిత్తము పంపడమైనది.

1. కృష్ణా జిల్లా లోని అన్ని డిపో మేనేజర్లకు బస్ స్టేషన్ నోటీసు బోర్డులకు
2. మండల రెవెన్యూ ఆఫీసర్(అర్బన్), మచిలీపట్నం వారికి
3. డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్, VJA, ZONE-II మరియు అకౌంట్స్ ఆఫీసర్, కృష్ణా జిల్లా , మచిలీపట్నం వారికి
4. డి.పి.టి.ఓ. ఏ.పి.యస్.ఆర్.టి.సి. కృష్ణా జిల్లా, మచిలీపట్నం కార్యాలయము వారి నోటీసు బోర్డులలో వేసి తగు ప్రచారము ఇవ్వవలసినదిగా కోరడమైనది.

Scanned with OKEN Scanner